పత్రికాప్రకటనః                                          రాజమహేంద్రవరం, 24 ఏప్రియల్, 2018

అక్టోబర్ 2వతేదినాటికి రాష్ట్రవ్యాప్తంగా 27లక్షల యల్.ఇ.డి. బల్బులు ఏర్పాటుచేసేవిధంగా చర్యతీసుకున్నట్లు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం తూర్పుగోదావరిజిల్లా మండపేటమండలం ద్వారపూడి గ్రామంలోజాతీయ పంచాయితిరాజ్దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ముఖ్యఅతిధిగాపాల్గోన్నారు. ప్రజాస్వామ్యంలో పంచాయితీరాజ్ వ్యవస్థ అతిముఖ్యమైనదని అయితే దానిలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. పంచాయితీలు అభివృద్దికొరకు రాష్ట్రప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలుచేయడం జరుగుతుందని అన్నారు. ఆత్మగౌరవం పథకం క్రింది రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లు వ్యయంతో మరుగుదోడ్లు నిర్మాణా లు ఉద్యమ స్ఫూర్తితో పూర్తిచేసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఓ.డి.యఫ్ ప్లస్ పథకాన్ని రూపొందించిందని దానివలన తడిపొడిచెత్తలను సేకరించి సంపదసృష్టించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతిగ్రామంలో పశువులపేడను సేకరించి సేంద్రీయ ఎరువులు తయారుచేసే వారికి అందించడం జరుగుతుందని అన్నారు. పట్టణాలలో చెత్తనుండి విధ్యుత్ను ఉత్పత్తిచేస్తామని తెలిపారు. పంట సంజీవిని పథకం పంటకుంటలు త్రవ్వించడం ద్వారా భూగర్బజలాలు పెంపొందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం నదుల అనుసంధాన ప్రక్రియకు ప్రాధాన్యత నిచ్చి ముందుకు సాగుతుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి అని దానివలన సాగు,త్రాగునీరు సమస్యలు తొలుగుతాయని అన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం గురించి ఆయన మాట్లాడుతూ ఏరాష్ట్రంలో లేనివిధంగా ఈ పథకాన్ని 20శాఖలతో సమన్వయపరిచి స్కూలు బిల్డింగులు, అంగన్ వాడీ బిల్డింగులు మరియు రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం పౌరసరఫరాలశాఖ ద్వారా అరకిలో పంచదారను, కందిపప్పును పేదప్రజలకు పంపిణీచేయడం జరుగుతుందని అన్నారు. యన్.టి.ఆర్ భరోసాగురించి ఆయన మాట్లడుతూ రాష్ట్రంలో 50లక్షలమందికి వివిధ రకాల సామాజిక పించన్లు పంపిణీచేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు 24వేలకోట్లరూపాయలు ఋణమాఫీ చేయడమేకాకుండా ఒక్కొక్కడ్వాక్రామహిళలకు 10వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయరంగాల గురించి మాట్లాడుతూ మట్టినమూనాలు పరీక్షలుచేయడం, మైక్రోదాతువులను రైతులకు ఉచితంగా పంపిణీచేయడంతోపాటు పశువులదానా 50శాతం సబ్సీడితో ఇవ్వడానికి చర్యతీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామీణ ఆర్ధిక వ్యవస్థ బాగుపడాలంటే సేవారంగాలు అభివృద్ధిచేయాలని ఆయన అన్నారు. సేవారంగాలు అభివృద్ధిచేయాలంటే పరిశ్రమలు, వంటివి రావాలని అన్నారు. హీరోమోటార్స్ కంపెనీవారు రాష్ట్రంలో శ్రీ సిటిలో ఏర్పాటుచేయుటకు ముందుకు వచ్చారని దానివలన అనేక ఉపాధిఅవకాశాలు పెరుగుతాయని అన్నారు. అదేవిధంగా అనంతపురం జిల్లాలో కియా మోటార్స్ తమ ప్లాంటును పెట్టడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ఒకమంచి నిర్ణయంవలన మంచి అభివృద్ది జరుగుతుందని అన్నారు. అభివృద్దికి చిరునామా ఆంధ్రప్రదేశ్ గా గుర్తింపుపొందిందని అన్నారు. అగ్రోగోల్డ్ బాదితులను అన్నివిధాల ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. అవినీతి ఏరంగాలలో కఠినచర్యలు తీసుకుంటూమని ముఖ్యమంత్రి అన్నారు.

తూర్పుగోదావరిజిల్లాలో 1600 కిలోమీటర్ల సిసిరోడ్లు గ్రామాలలో వేయడం జరిగిందని అదేవిధంగా 707 అంగన్ వాడీ భవనాలు నిర్మించడం జరిగిందని 1800 ఎకరాలలో ఉద్యానవన పంటలు అభివృద్ధి చేయడం జరిగిందని వ్యవసాయ యాంత్రీకరణ క్రింద 6600 హెక్టార్లలో 35కోట్లు ఖర్చుచేయడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు కోరికమేరకు ద్వారాపూడి జడ్ మేడపాడు గ్రామాలకు చెందిన ఇండ్లపట్టాలు మంజూరుచేయబడిన 1347మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరుచేస్తామన అన్నారు. మండపేటలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా పెంచుతున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అంతర్గత రోడ్లు నిర్మాణాలకొరకు 6కోట్లు, మరియు మున్సిపాలిటికి 4కోట్లు మంజూరుచేయడం జరుగుతుందని తెలిపారు. పంగిడి చెరవును ఆధునీకరించడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి దివంగత శ్రీ యన్.టి.రామారావు పరిపాలన వికేంద్రీకరణకు మండలాలు ఏర్పాటుచేసి మారుమూల గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషిచేసారు. తూర్పుగోదావరిజిల్లాలో ఇంటింటికి త్రాగునీరు మంచినీటి కుళాయిల ద్వారా అందించడానికి 2300 కోట్లు రూపాయలు ప్రభుత్వం ఖర్చుచేస్తుందని మరియు జిల్లావ్యాప్తంగా 750కిలోమీటర్లు రహదారులు నిర్మించడం జరిగిందని అన్నారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో సర్పంచ్ నుండి జిల్లాపరిషత్ చైర్మన్ వరకు ప్రతిఒక్కరూ ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సంస్థలను భలోపేతం చేయుచున్నామని అన్నారు. పంచాయితీరాజ్ పరిపాలనవ్యవస్థలో ఐ.టి. టెక్నాలిజి జోడించి ప్రస్తుత పంచాయితీశాఖామంత్రి శ్రీ నారాలోకేష్ ముందుకు తీసుకుపోవుచున్నారని తెలిపారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహాత్మగాంధీ స్థానిక సంస్థల అభ్యున్నతికొరకు చాలాపాటుపడ్డారని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ అంతర్గత రోడ్లు నిర్మాణాలు మరింత చేయవలసిన అవశ్యకత ఉందని అన్నారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖామాత్యులు నారాలోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన అశాస్త్రీయంగా చేయడం వలన ఆర్థికంగా 16వేలకోట్లు లోటుబడ్జెట్ వుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 10వేల కిలోమీటర్లు సి.సి.రోడ్లు నిర్మణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గత 4 సంవత్సరాలలో 125వేలకోట్లతో 4590 అంగన్ వాడీ భవనాలు నిర్మించామని తెలిపారు. జిల్లాలో 3లక్షల యల్.ఇ.డి బల్బులు అన్ని గ్రామాలలో ఏర్పాటుచేసి దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఈ సంవత్సరం 2వేలకోట్లతో లింకురోడ్లు అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. 30కోట్ల వ్యయంతో నిర్మించిన ద్వారపూడి అనపర్తి కి వెళ్లే ఫ్లైఒవర్ బ్రిడ్జిని ప్రారంభించారు. అలాగే 2కోట్ల 13 లక్షల రూపాయలతో సబ్ ప్లాన్ నిధులతో నిర్మించనున్న రోడ్లు, డ్రైన్లుకు శంఖుస్థాపనలు చేసారు. 3కోట్ల 50లక్షల వ్యయంతో ద్వారపూడి కేశవరం రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపనచేసారు. 22కోట్లతో చేపట్టే తాపేశ్వరం బైపాస్ రోడ్డుకు శంఖుస్థాపన, మండపేటలో 1కోటి రూపాయలతో నిర్మించే షాదీఖానాకు అలాగే 2కోట్లతో క్రిస్టియన్ కమ్యూనిటిహాల్స్ శంఖుస్థాపనచేసారు. 2కోట్లతో నిర్మించే స్త్రీశక్తిభవనం కు శంఖుస్థాపనచేసారు. ద్వారపూడి గ్రామ పంచాయితీభవనం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆర్.అండ్ బి మంత్రి అయ్యన్నపాత్రుడు,అమలాపురం యం.పి. డాక్టర్ పండుల రవీంద్రబాబు, రాజమహేంద్రవరం యం.పి. మాగంటి మురళీమోహన్, శాసనమండలి సభ్యులు కలిదిండి రవికిరణ్ వర్మ, వి.వి.వి.చౌదరి చిక్కాలరామచంద్రరావు, రాజేంద్రప్రసాద్, కాకినాడ సిటి శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, అమలాపురంఅయితాబత్తుల ఆనందరావు,ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సబ్బరాజు, పి.గన్నవరం శాసనసభ్యులు పులపర్తి నారాయణమూర్తి,రాజోలు శాసనసభ్యులు గొల్లపల్లి సూర్యారావు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రాజానగరం శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, రామచంద్రాపురం శాసనసభ్యులు తోట త్రిమూర్తులు, పిఠాపురం శాసనసభ్యులు వర్మ, పత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, గుడా చైర్మన్ గన్నికృష్ణ,రాజమహేంద్రవరం నగరమేయర్ పంతం రజనీ శేషసాయి, పంచాయితీరాజ్ మరియు రూరల్ డవలప్ మెంటు కె.యస్.జవహార్ రెడ్డి,కార్యదర్శి బి.రామాంజనేయులు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, వివిధశాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలను అన్నిరంగాలలో అభివృద్ది చేసినందుకుగాను తూర్పుగోదావరిజిల్లా, ప్రకాశం, విజయనగరం, చిత్తూరు జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి సన్మానించారు.